
# మా బీడీల కత

పాతూరి విష్ణు



నేను, పాలేరు రామారావు, సోంపల్లి సూరి, రామబ్రహ్మం.. మేం దొంగబీడీలు కాల్చడంలో ఒక జట్టు. మాదీ ఒకే క్లాసు. నాకు బీడీలు కాల్చేది ఎలా అలవాటు అయ్యిందో చెబుతా.

మా అమ్మ పొయ్యిమీద ఏ కూరో, అన్నమో పెట్టి , ఆపని ఈపని చేసుకుంటా ''ఒరేయ్ మంట బయటకు వచ్చినట్టుంది. పుల్లలు ఎగదోసిరారా'' అనేది.

పొయ్యింటిలోకి వెళ్ళి పుల్లలు ఎగదోసి చూద్దునుగదా– మిరప పుల్లలు కాలతావుంటే కొన్నింటికి వెనక నుంచి పొగ రైలింజన్ మాదిరిగా బయటకు వస్తా వుండేది. నేను గబుక్కున ఒక పుల్లతీసి నోట్లో పెట్టుకుని రెండు పీల్పులు పీల్చేవాణ్ణి. మంటగా కారంగా వుండేది. ఇట్టా అప్పుడప్పుడు చేస్తావుండేవాణ్ణి. ఎప్పుడూ మిరపపుల్లలేనా, బీడీకాల్చితే ఎట్టావుంటదో అనుకున్నా. అదిమా కిట్టయ్య మావయ్య ద్వారాతీరింది.

మా నాయనమ్మకు ఈయన తమ్ముడు. మాయటపూట ఆరేడయితే మా అత్త, మాకిట్టయ్యమావ మా నాయనమ్మ దగ్గరకు వచ్చి ఆ కబుర్లూ ఈకబుర్లూ చెప్పుకుంటూ మధ్యలో ''ఒరే పొయ్యిలో నిప్పుందేమో చూసి బీడీ కాల్చుకురారా'' అనేవాడు. జేబులో బీడీలు వుండేయిగని, అగ్గిపెట్టి ఎప్పుడూ పెట్టేవాడుగాదు.

నేను పొయ్యింటిలోకి వెళ్ళి నిప్పులో బీడీని కాల్చి, బీడీకి తడి అంటకుండా రెండుమూడుదమ్ములు లాగి, మామావకి తెచ్చి ఇచ్చేవాణ్ణి.

''ఏందిరా బీడీ కాల్చుకు రమ్మంటే సొగంకాల్చుకు వచ్చావ్'' అంటూ

లబలబలాడేవాడు పాపం.

నేను బీడీ కాల్చాననే అనుమానం మాత్రంరాలా. రెండుమూడుసార్లు ఇట్టా చేసాక బీడీ మొత్తం కాల్చానిపించింది. ఈ సంగతి రాముడికి సూరికి, బెమ్మానికి చెప్పా . వాళ్లుకూడా మిరప పుల్లలు తాగే బాపతే.

మాలో ఎవడిదగ్గరా నయాపైసా వుండేది కాదు. మేమంతా ఎవరి ఇళ్ళల్లో వాళ్ళు జేబులో పట్టినన్ని బియ్యం పోసుకొచ్చేవాళ్ళం. వాటినన్నింటిని కలిపి కొట్టులో అమ్మి, ఒక అగ్గిపెట్టె, మిగతా మొత్తానికి బావుటా బీడీలు తీసుకునేవాళ్ళం. అవితీసుకుని మావూరి చిన్నాగయ్యగారి రెండు వాముల సందులో దూరి మొత్తం బీడీలు కాల్చాక గాని బయటకు వచ్చే వాళ్లంకాదు. మావూరి చిన్నాగయ్యకు ఎనభై ఎకరాలదాకా పొలం వుంది. ఆయన కొట్టంలో పాతిక ముప్పైదాకా ఆవులు, ఎద్దులు, బర్రెలు వుండేవి. వాటి మేతకోసం కొండంత రెండు వాములు వేసేవాడు. ఆవాముల సందులో దూరామంటే నరమానవుడికి కనపడం.

ఒకసారి మా నాన్న జేబులో బీడీ కొట్టేసి మా కొట్టందగ్గర వున్న పంపుదిన్నెను చాటుచేసికుని బీడీ కాలుత్తా వున్నా.

ఎట్టచూసేడో ఏమో, నాగేశ్వరావు మావ ఒక్క కేకేసాడు ''ఒరేయ్ విష్ణాయ్ బీడీకాలుత్తున్నావా.. మీ నాన్నకు చెబుతానుండూ'' అనంగానే నాగుండెగుభిక్కుమంది.

గబుక్కున చేతిలో బీడీపారేసి ''మావయ్యా.. చెప్పొద్దు మావయ్యా.. నాన్న తంతాడు'' అంటూ బతిమాలుకున్నా.

''ఒరేయ్ – నువ్వు చెప్పొద్దు అన్నావనుకో.., మీనాన్నకు చెబుతా, నాన్నకు చెప్పులే అన్నావనుకో చెప్పను'' అంటూ నన్నేడిపించేదానికి మళ్ళుకొన్నాడు.

మానాన్నకు చెప్పులే అంటే చెప్పడుగదా అనుకుని ''సరే మానాన్నకు చెప్పులే'' అన్నా.

''ఏరా నువ్వే చెప్పుమన్నావ్ గదా మీనాన్నకు.. ఈసంగతి చెబుతానుండు'' అంటూ బయలుదేరాడు.

గబుక్కున ఆయన చేయి పట్టేసుకుని ''వద్దొద్దు.. చెప్పొద్దు'' అని భయంగా నేనంటే ''చెప్పొద్దంటే మీనాన్నకు చెబుతానన్నాగా'' అంటూ భయపెట్టేడు.

చెప్పమంటే –నువ్వేచెప్పమన్నావుగా అని, చెప్పొద్దు అంటే చెబుతానని ఒక పావుగంట నన్నేడిపించి వదిలేసాడు. (పాపం చచ్చిపోయి ఇప్పుడు ఎక్కడ వున్నాడో ఏమో!!!)దొంగబీడీలు కాల్చేటప్పుడు ఒక నాగేశ్వరావు మావదగ్గర తప్పితే పదోతరగతి చదివేదాకా ఎప్పుడూ పట్టుబడలా.

పదో తరగతి మేము కాట్రపాడు స్కూల్లో చదివే వాళ్ళం. మా చెరుకూరులో ఏడవ తరగతివరకే వుంది. మా వూరికి ఆవూరికి మూడు కిలోమీటర్లు. రోజూ సైకిళ్ళమీద వెళ్ళి వచ్చేవాళ్ళం. వూరి బయట స్కూలు. దాని పక్కనే చెరువు. దాన్ని ఆనుకుని వూరు వుండేయి. పదోతరగతిలో కామన్ పరీక్షలు గదా.., అందుకని స్కూల్లోనే ట్యూషన్ చెప్పే వాళ్ళు. స్కూలు వదిలిన వెంటనే సైకిళ్ళపై ఇళ్ళకు వెళ్ళి స్నానాలు చేసి అన్నం తినేసి వచ్చేవాళ్ళం. రాత్రికి స్కూల్లోనే పడక. ఉదయం మా వూరినుంచి వచ్చే ఎనిమిది, తొమ్మిదోతరగతి చదివే పిల్లలు మాకు కారియర్లు తెచ్చేవాళ్ళు. స్కూలు వదిలినాక వూరెళ్ళి వచ్చేసరికి ఆరేడయ్యేది. రోజుకో టీచర్ రాత్రి మాతోపాటే వుండి, మమ్మల్ని చదివించేవాళ్లు. ఆడపిల్లలు ఆఫీసురూంలో కూర్చుని చదువు కొంటూవుంటే మగపిల్లలం జెండాకర్రకు లైటులాగి అక్కడ కొందరం, గ్రౌండులో అక్కడొక బొంగు అక్కడొక బొంగు పాతి వాటికి లైట్లులాగి కొంత మందిమి వాటికింద చదువుకునే వాళ్ళం. మా నలుగురి చదువు జెండాకర్ర దగ్గరే.. తొమ్మిది గంటలదాకా బుద్ధిగా చదువుకునేవాళ్లం.

తొమ్మిది కావడం ఆలస్యం మేంనలుగురం మాపంతులు దగ్గరకు వెళ్లి ''సార్'' అంటూ రెండేళ్లు చూపించేవాళ్లం.

నేనే ఫెడల్ పట్టుకుని సైకిల్ చక్రాన్ని గిరాగిరా తిప్పుతావుంటే బ్రహ్మంగాడు సైకిల్ వెనక చక్రందగ్గర కూర్చొని అగ్గిపుల్లని తీసుకుని నైసుగా గిరాగిరా తిరిగే రిమ్ముకి అంటీ అంటనట్లుగా ఆనిచ్చేవాడు. అంతే అగ్గిపుల్ల చక్ మంటూ వెలిగేది. దాంతో వాడు బీడీ ముట్టించుకుని మాకు అంటించే వాడు. సినిమా హీరో లెవెల్లో బీడీలు తాగి స్కూలు పక్కనే వున్న చెరువులోకి వెళ్లి, వేలుతో పళ్ళు బాగా తోమి, ఒకటికి నాలుగుసార్లు నోరు పుక్కిలించి, ఏమీ తెలియని అమాయకుల్లా చదువుకునే దానికి స్కూల్లోకి పోయేవాళ్ళం.

'ఏరా.. నలుగురికి ఒక్కసారే. సరే పొండి.'' అనేవాడు.

అంతే నలుగురం సైకిళ్ళను తీసుకుని స్కూలుకు కొద్దిదూరంలో వున్న చప్టాకాడికెళ్ళి కూర్చునే వాళ్ళం. బెమ్మాయ్‌గాడు బీడీలు తీసి తలా ఒకటిచ్చేవాడు. చప్టాదగ్గరయితే వీధిలైట్లు లేకుండా బాగా చీకటిగా వుండేది.

బెమ్మాయ్‌గాడు స్టాండ్‌వేసిన సైకిల్ దగ్గరకు పోయి ''చక్రం తిప్పురా'' అనేవాడు.

నేనే ఫెడల్ పట్టుకుని సైకిల్ చక్రాన్ని గిరాగిరా తిప్పుతావుంటే బ్రహ్మంగాడు సైకిల్ వెనక చక్రందగ్గర కూర్చొని అగ్గిపుల్లని తీసుకుని నైసుగా గిరాగిరా తిరిగే రిమ్ముకి అంటీ అంటనట్లుగా ఆనిచ్చేవాడు. అంతే అగ్గిపుల్ల చక్ మంటూ వెలిగేది. దాంతో వాడు బీడీ ముట్టించుకుని మాకు అంటించే వాడు. సినిమా హీరో లెవెల్లో బీడీలు తాగి స్కూలు పక్కనే వున్న చెరువులోకి వెళ్లి, వేలుతో పళ్ళు బాగా తోమి, ఒకటికి నాలుగుసార్లు నోరు పుక్కిలించి, ఏమీ తెలియని అమాయకుల్లా చదువుకునే దానికి స్కూల్లోకి పోయేవాళ్ళం. రామబెమ్మంగాడు సైకిల్ చక్రంపై అగ్గి పుల్ల వెలిగించడంలో మొనగాడు. మేము చాలాసార్లు ప్రయత్నించాం కానీ మాకు కుదిరేది కాదు. బండ మీద అగ్గిపుల్లను కూడా భలే సులుసూత్రంగా గీచేవాడు. జేబులో అగ్గిపెట్టె పెడితే ఎత్తుగా ఉండి ఎవరో ఒకళ్ళు చూస్తారేమో నని వాడిభయం. అందుకని అగ్గి పెట్టె పెట్టకుండా నాలుగు పుల్లలు జేబులో వేసుకుని వచ్చేవాడు. రోజూ బీడీలు తీసుకువచ్చేది బెమ్మంగాడే. వాళ్ళ నాన్న ఒకేసారి బావుటా బీడీలు దిండు తీసుకు వచ్చి ఇంట్లో స్టాకు పెట్టేవాడు. దానిలోంచి మనోడు రోజూ కొట్టుకొచ్చే వాడు. ఆయన బాగా మతి మరుపు మనిషి..వీడు ఆ విషయంలో తండ్రిని మించి పోయాడనుకో. (అబ్బాకొడుకుల మతిమరుపు మీద మంచికథ మరోసారి చెప్తాలే.)

ఒక రోజు రాత్రి మాడ్రిల్లు పంతులు మమ్మల్ని చదివించేదానికి వచ్చాడు. జనరల్‌గా ఆయనెప్పుడూ రాడు. మిగతా పంతుళ్ళెవరికీ వీలుకుదరక పోతే ఆయన వచ్చాడనుకుంటా. రోజూలాగే బీడీలు తాగేదానికి చప్టా దగ్గరకు నలుగురం వెళ్ళాం. ఆరోజు గాలి ఎక్కువగావుంది.

బెమ్మంగాడు సైకిల్ చక్రందగ్గర కూర్చొని ''తిప్పరా చక్రం'' అనంగనే నేను తిప్పుతా వున్నా.

వాడు అగ్గిపుల్ల వెలిగించాడు. అది గాలికి వెంటనే ఆరిపోయింది.

''ఒరేయ్ గాలి ఎక్కువగా వుంది. మీరిద్దరు కూడా వచ్చి అడ్డుగా కూర్చోండిరా'' అని మిగతా ఇద్దరిని పిలిచేసరికి వాళ్లిద్దరూ వచ్చి బెమ్మం పక్కనే చుట్టుగా కూర్చున్నారు.

నేను సైకిల్‌చక్రం తిప్పడం, వాడు అగ్గిపుల్లను రిమ్ముకు ఆనించడం, అది వెలిగి గాలికి ఆరిపోవడం జరగతా వుంది. తెచ్చిన అగ్గి పుల్లలు అన్నీ అయిపోయాయి. బీడీ తాగాలని కుతిగా వుంది. అదికాస్తా కోపంగా మారి అగ్గిపుల్ల వెలిగించలేని బెమ్మంమీదికి పోయింది. వాడు, నేను కొద్దిసేపు తిట్టుకోని, రాజీపడ్డాం.

''ఒరేయ్ ఎవడో రెంటికి కూర్చునేదానికి వస్తాడు. కొద్దిసేపు ఆగుద్దాం'' అని చప్టామీద కూర్చున్నాం.

కొద్దిసేపు చూసా ఎవడూరాలా. ఇంక వెళ్ళిపోదాం అనుకుంటు ండగా దూరంగా చీకట్లో నిప్పు కనపడింది.


''ఒరేయ్ ఎవడో బీడీయో, చుట్టో కాలుస్తా వస్తున్నాడురా'' అని సంబర పడ్డాం.

''బెమ్మం నువ్వెళ్ళి బీడీ ముట్టించుకురారా'' అన్నా.

చీకట్లో మనిషయితే కనపడడం లేదుగాని, నిప్పు కనిపిస్తావుంది. ఆ నిప్పు దగ్గరగా వచ్చిన తరువాత బెమ్మంగాడు లేచి వెళ్ళి ''కొంచెం అగ్గిపెట్టె ఇస్తారా..?''అని అడిగాడు.

వాడెవడో అగ్గి పెట్టెతీసి ఇచ్చాడు. వీడు నోట్లో బీడీ పెట్టుకోని అగ్గిపుల్ల వెలిగించి బీడీకి అంటిస్తా వుండాడు.

అంతే ''ఒరేయ్ రాంబ్రహ్మాం.. నువ్వెట్రా



## పెళ్లంటే ఇష్టంలేదు

**నా** సినిమాల్లో పనిచేసే ప్రతి ఒక్క హీరోయినూ, క్యారెక్టర్ ఆర్టిస్టూ నాకు సిస్టర్ లాంటిదే అంటూ ప్రకటించుకున్న రామ్‌గోపాల్ వర్మ ఇప్పుడు అసలు పెళ్లే వద్దని సంచలన ప్రకటచేశాడు. పెళ్లనేది ఓ పెద్ద కమిట్‌మెంట్. దానికి కట్టుబడి సంవత్సరాల కొద్దీ అలాగే వుండాలి. ఇప్పటికే చాలామంది నా ఫ్రెండ్స్ పెళ్లి చేసుకుని సెటిలవ్వచ్చు కదా అని అన్నారు. కానీ పెళ్లి చేసుకుంటేనే సెటిలైనట్టా అని అన్నాను. అయినా ఇప్పుడు నేను ఇంకా ఆకాశంలోనే విహరిస్తున్నాను. భూమ్మీదకు దిగిన తరువాత ఆలోచిస్తాను. ఇంకా కొన్ని సంవత్సరాలు జీవితాన్ని ఎంజాయ్ చేయాలని అనుకుంటున్నాను. పెళ్లి చేసుకుని హద్దుల్ని సృష్టించాలని అనుకోవట్లేదు అంటున్నాడీ రాముడు. ఇక వర్మ బ్రహ్మచారి పాత్రలోనే వుంటాడేమో!

వెధవా'' అనే అరుపు వినపడింది.

ఆ గొంతు ఎవరిదో మాకు క్షణంలోనే అర్థం అయ్యింది. అది మాడ్రిల్లు మాస్టారిది. నాగుండె గొంతులోకి వచ్చినట్లయ్యింది. ఒక్కుదుటున కూర్చున్న వాళ్ళం లేచి సైకిళ్ళు తోసుకుంటూ పరుగెత్తాం.

''మిగతా వాళ్ళు ఎవర్రా'' అంటూ వెనకనుంచి పంతులు గారి గొంతు వినపిస్తావుంది.

గుండెలదురుతున్నాయ్. గబాగబా జెండాకర్ర కాడికి వచ్చి కూర్చున్నాం. చదివేదానికి.. మనస్సు పోవడంలేదు..భయంగావుంది వీడొచ్చి ఎట్టా విరగ్గొడతాడోనని.

''ఈ నాకొడుక్కి ఇప్పుడే రావాలా. ఒరే బెమ్మం పేర్లు చెప్పొద్దురా నీకు దండం పెడతాం'' అని బతిమాలుకున్నాం.

వాడు ముఖం వేలాడేసి పెదవి కొరుక్కుంటూ ఉలకలా పలకలా.. నలుగురం ఒకే చోటకూర్చోవడం మంచిది కాదని జెండాకర్రదగ్గరనుంచి లేచి తలా ఒక చోట కూర్చున్నాం. కొద్దిసేపటికి మా డ్రిల్లుపంతులు వచ్చాడు. నేరుగా ఆఫీసురూంలోకి వెళ్ళి మాంచి బెత్తంతీసుకుని బయటకువచ్చి ''ఇట్రారా బ్రహ్మం'' అనంగానే భయపడతా దగ్గరకెళ్లాడు.

బెత్తం తీసుకుని ఎడాపెడా నాలుగుదెబ్బలేసి ''వెధవా.. వేలెడంతలేవు. అప్పుడేబీడీలుతాగేంత వాడివయ్యావా. నన్నేఅగ్గిపెట్టె అడుగుతావ్‌రా'' అంటూ కొడుతూనే ''ఇంకా ఎవర్రా నీతోపాటు వుంది'' అన్నాడు.

పాపంవీడు చెప్పలా. బెత్తం మరోసారి లేచింది. ఈసారి నోరు విప్పాడు ''రామారావుకూడా సార్..'' అన్నాడు.

''ఒరేయ్ రాముడూ.. చెయ్యిచాపరా... దున్నపోతులా వున్నావ్.. వాళ్లకు బుద్ధి చెప్పాల్సింది పోయి నువ్వు తాగుతున్నావ్'' అంటూ సర్రున అరచేతిమీద కొట్టాడు.

వాడు ''అబ్బా'' అంటూ కొద్దిగా వంగొని రెండు చేతులూ కాళ్ళ సందున దూర్చి నలుపుకో సాగాడు.

''రే..రెండో చెయ్యి సాపు..'' అన్నాడు పంతులు.

వాడు చేతుల్ని రెండుకాళ్ళసందునుంచి తీయడంలే. ఈసారి బెత్తం వాడిపిర్ర మీద వాలింది. అటోమేటిగ్గా వాడిచేతులు పిర్రల మీదకు వెళ్ళాయి...మళ్ళీదెబ్బ... దెబ్బమీద దెబ్బ కొడుతూ ''ఇంకా ఎవర్రా'' అన్నాడు.

''సూరి కూడాసార్.''

ఈసారి సూరి వంతు వచ్చింది. వాడ్ని ఎడాపెడా కొట్టాడు. వాడుదెబ్బలు తట్టుకో లేక ''సార్.. విష్ణుగాడూ వున్నాడుసార్'' అన్నాడు.

దొంగనాకొడకా... అడక్కుండానే నాపేరు చెప్పావ్ గదరా అనుకొని ''సార్ సార్ ఇంకెప్పుడూ బీడీలు తాగను సార్. మా అద్దంకమ్మతల్లి మీద ఒట్టుసార్. కొట్టొద్దుసార్'' అంటూ ఏడుస్తూ అడుక్కున్నా. అయినా నన్ను వదల్లా. ఒక ఉతుకు ఉతికి ఆరేసాడు.

ఇంకెప్పుడూ బీడీలు తాగం అంటూ తలా వంద గుంజీలు తీసినాక ''పొండిరా'' అన్నాడు.

మాపంతులు కొట్టిన దెబ్బలు రెండురోజుల్లో తగ్గినా బీడీలు సిగిరెట్లుగా మారి మా నలుగురిని ఇంత వరకు వదల్లా.

★